# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వాస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన

### శ్రీ వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ శాసనసభ్యులు

**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్17:**షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన స్వాస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ మన షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించబడింది. తదుపరి శ్రీ వీర్లపల్లి శంకర్ , డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ విష్ణువర్ధన్ సూపరిండెంట్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి జనరల్ సర్జన్, మధు ఎమ్మెల్యే తో పాటు వచ్చిన పెద్దలు కలసి, క్యాంపు లోని ఏర్పాటుచేసిన జనరల్ ఓ.పి, ఆర్థోపెడిక్ ఓ.పి, గైనిక్ ఓ.పి, చిన్న పిల్లల ఓ.పి, ఆప్తాల్మిక్ ఓ.పి మరియు ల్యాబ్ పరీక్షలను పరిశీలించారు. ఎమ్మెల్యే గారు ల్యాబ్ లో పనిచేస్తున్న స్టాఫ్ తో మాట్లాడు తూ, పేద ప్రజలు ఆసుపత్రికి పరీక్షలకు వచ్చినప్పుడు వారి నీ కసిరించుకోకుండా ఓపికతో సమాధానము చెప్పి, వారి కి పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి తెలియజేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులు బంధువులతో మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే తదుపరి సూపర్డెంట్ తో మాట్లాడుతూ ఆసుపత్రికి ప్రతిరోజు వస్తున్న ఓ.పి లు ఎన్ని, ఎమర్జెన్సీ కేసు లు ఎన్ని, ప్రతి నెలలో జరుగుతున్న ప్రసవాలు ఎన్ని అని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు అందరు కూడా సమయపాలన పాటించి ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చిన పేద ప్రజలకు సరైన సేవలు అందించాలని తెలియజేశారు. ఇలాంటివి స్పెషలిస్టులతో పరీక్షలు నిర్వహించే క్యాంపులను ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈరోజు మెగా హెల్త్ క్యాంపులో 157 మంది









పేషంట్లను పరిశీలి పరీక్షలు నిర్వహించామని, అందులో గర్భవతులను 74 మందిని, పిల్లలను 53 మందిని, బిపి పేషెంట్లను 11 మందిని, షుగరు పేషెంట్లను 8 మందిని, షుగరు మరియు బిపి ఉన్న 2 పేషంట్లని మరియు 1 టీ.బి పేషెంట్ ను , 8 మంది ఇతర రోగులను పరిశీలించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఈ ఓ శ్రవణ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబా ర్యాలీ ఖాన్, తాసిల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం , సీనియర్ నాయకుడు అంగునూరు బస్వం, కృష్ణారెడ్డి, ఖదీర్, సర్వర్ పాషా, మహమ్మద్ ఇబ్రహీం, వివిధ రకాల స్పెషలిస్ట్ వైద్యులు, అన్వర్, శ్రీశైలం, అమృత సూపర్వైజర్, గౌస్, లింగం మరియు ఆస్పత్రి సిబ్బంది మరియు ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

### ఫోటోగ్రాఫర్ నూతన మండల అధ్యక్షులు మహేష్ మండల ప్రధాన కార్యదర్శి కాలే శేఖర్

**నమస్తే భారత్ సెప్టెంబర్ 17 తలకొండ పల్లి :** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలోని అంగరంగ వైభవంగా నూతన ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఫోటోగ్రాఫర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగం గౌడ్, రాష్ట్ర మీడియా ఇన్చార్జి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ నూతన మండల అధ్యక్షులు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కాలే శేఖర్, కోశాధికారి మూడవత్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు డి.విజయ్ కుమార్ నూతన కమిటీగా బాధ్యత చేపట్టడంతో పాటు మిగతా సభ్యులను ప్రమాణం స్వీకారం చేశారు.ఈ సందర్భంగా పలువురు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగం గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సేవలు అమోఘం కష్ట నష్టాలకి ఓర్చి ఫోటోగ్రఫీని వృత్తిని ఎంచుకొని వెళ్తున్నటువంటి ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్లకు ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు వెంటనే ప్రభుత్వం ద్వారా అలాగే రాష్ట్ర కమిటీ ద్వారా నెరవేరు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర





మీడియా ఇన్చార్జి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ అందరికీ అవసరం ఉన్న ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ల ఔన్నత్యం ఎంతో గొప్పదని, తల ఎత్తుకునేలా చేసేది, తల దించుకునేలా చేయడం కూడా కేవలం ఫోటోగ్రాఫర్లకు మాత్రమే సొంతమని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 102 మందికి ఒక కోటి 60 లక్షల రూపాయలు కుటుంబ భరోసా ద్వారా అందజేశామని, మునుముందు కూడా ప్రమాద బీమా తో సభ్యులకు సేవలు చేయుటకు ముందుకు వస్తున్నామని తెలిపారు. ఈ నెల 19, 20, 21 తేదీలలో హైదరాబాద్‌లో జరగబోయే భారీ స్థాయి ఫోటో ట్రేడ్ ఎక్సపో - 2025 విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, పలువురు ఫోటో స్టూడియో యజమానులు, వందలాది ఫోటోగ్రాఫర్లు, యువత మరియు సంఘ ప్రతినిధులు మూడు రోజులపాటు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో (నార్సింగ్ ఓం కన్వెన్షన్ పార్కులో ఏర్పాటుచేసిన ఫోటో ఎక్స్పోను విజయవంతం చేయాలని కోరారు. నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ మా మీద మరింత బాధ్యత పెంచిందని సభ్యులకు రానున్న రోజుల్లో అనేక సేవలు చేయడానికి మా కార్యవర్గం ద్వారా ముందుకు వెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రధాన కార్యదర్శి కాలే శేఖర్ మాట్లాడుతూ ఒక ఫోటోగ్రాఫర్ గాని ఒక వీడియో గ్రాఫర్ కానీ ఏదైనా సమస్య వచ్చిందంటే వెంటనే వారికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి కుటుంబానికి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోని వివిధ మండలాల అధ్యక్షులు సత్యం, బాలు, సీనియర్ ఫోటోగ్రాఫర్ నరసింహ, రాహుపు, శేఖర్, డాన్ శీను. శ్రీకాంత్, మహేష్,తరుణ్. కృష్ణ గిరి, వేణు, రమేష్, సాయి, పర్శరామ్ ,మధు, మురళి, మహేష్, రంగా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

### తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన కల్వకోలు యాదగిరి.
### గ్రామ పంచాయతీ సిబ్బంది కి శాలువాలతో సత్కరించిన బిజెపి నాయకులు
### ఆరీఫ్ సహకారం తో గ్రామ సిబ్బంది కి సబ్బులు. షాంపూలు. చేతి బ్లౌజులు అందచేయటం జరిగింది

**నమస్తే భారత్ సెప్టెంబర్ 17 తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ బూత్ అధ్యక్షుడు కల్వకోలు యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేసుకున్నారు. అలాగే తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను ఎగురవేసిన కల్వకోలు యాదగిరి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ





యువ నాయకుడు ఎండి ఆరీఫ్. సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారికి సబ్బులు షాంపూలు చేతి బ్లౌజులు. కోల్ గేట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ సుదర్శన్ ముదిరాజు. కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు బొడ్డు పల్లి వెంకటయ్య. రాఘవేంద్ర గౌడ్. వెంకటయ్య.. ఇంజుమూరి నర్సింహ. సతీష్ చారి.బాలస్వామి. గ్రామ పంచాయతీ సిబ్బంది. బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

### నరేంద్ర మోడీ సారధ్యంలోనే దేశం ప్రథమ పదం లో ముందుకు
### మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,

**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17,** ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని దేశం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని భాజపా నాయకులు మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ



75వ జన్మదినోత్సవ సందర్భంగా రాజేంద్రనగర్ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మశాలిపురంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళాదేవులపల్లి యువ నాయకుడు రమేష్ రెడ్డి రక్తదాన శిబిరంలో పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం ప్రగతి పథంలో ముందుకెళుతుందన్నారు. నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువత ప్రజలు ఉచ్ఛంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని నిర్వాహకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు కోసం పోరాటం తప్పదు

### ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**పాపన్నపేట, సెప్టెంబర్ 17 నమస్తే భారత్ (ప్రతినిధి) న్యూస్ :** విశ్వకర్మల కార్పొరేషన్ సాధన కోసం ప్రభుత్వం తో పోరాటం చేయాల్సిన ఆవశ్యకత మనకు ఎంతైనా ఉందని పాపన్నపేట విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్ల కుబేరుడు పేర్కొన్నారు. బుధవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో విశ్వకర్మ భగవానుడి చిత్ర పటానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు అనంతరం జెండా ఎగరవేశారు. చేతి వృత్తులు నమ్ముకున్న విశ్వకర్మ లకు ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. ప్రభుత్వాలు కార్పొరేషన్ ఏర్పాటుపై సానుకూల స్పందన తెలియజేయాలన్నారు. లేకుంటే తెలంగాణ విశ్వకర్మలందరూ పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కమ్మరి సాయిలు,లక్ష్మణ్,వెంకటేశం, శివకుమార్,నాగరాజు, అశోక్ రఘు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం



**నమస్తే భారత్ :-తొర్రూరు:**దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని మహబూబాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిందు మాధురి అన్నారు.మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు ప్రధాని మోడీ జన్మదినాన్ని, సమరయోధుల జన్మదినాలను పురస్కరించుకొని బుధవారం తొర్రూరు తో పాటు పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దాంతోపాటు జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో వికాస్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మేరా యువ భారత్ జిల్లా సమన్వయకర్త బానోతు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు.విజేతలకు ప్రిన్సిపాల్ బిందు మాధురి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యమని తెలిపారు. క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా అనే నినాదం అందిపుచ్చు కొని పరిసరాల పరిశుభ్రత కు పాటుపడాలని కోరారు.వీరన్న నాయక్ మాట్లాడు తూ... దేశంలో 35 శాతం యువత ఉన్నారని,యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాదలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి గుండెని కదిలించేటటువంటి రోజు తెలంగాణ విమోచన దినోత్సవం

### -బిజెపి ఓబీసీ మోర్చా
### సోషల్ మీడియా కో కన్వీనర్ టీ.రమేష్
### మహంకాళి సికింద్రాబాద్

**నమస్తే భారత్ :-సికింద్రాబాద్ :**సికింద్రాబాద్. బిజెపి ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ మహంకాళి సికింద్రాబాద్ జిల్లాసర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలమేరకు భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ పోలో వలన తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయింది, లేకుంటే భారత దేశం నడిబొడ్డున తెలంగాణను మరో పాకిస్తాన్ గా మార్చేందుకు నిజాం - రజాకార్లు విశ్వ ప్రయత్నాలు చేసారు.తెలంగాణ అమరవీరులు త్యాగాలు, భారత సైన్యం బలిదానాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం వలన ఈరోజు మనమంతా స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నాము, స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నాము. వీరందరికి నా వందనాలు.ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పేరెంట్ గ్రౌండ్లో కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రక్షణ శాఖ మంత్రివర్యులు శ్రీ శ్రీ రాజ్ నాథ్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, ఎంపీలు డాక్టర్ కే లక్ష్మణ్, ఈటెల రాజేందర్, తెలంగాణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దగ్గడ్ ప్రేమ్ కు జాతీయ ఎన్టీఆర్ పురస్కారం,సేవారత్న పురస్కారం



**నమస్తే భరత్:- రాయదుర్గం:** రాయదుర్గం.దగ్గడ్స్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ పేరుతో అతి చిన్న వయసులోనే రాయదుర్గం కళ్యాణదుర్గం అనంత జిల్లా పరిధిలో ఎనో కొన్ని వేల కార్యక్రమాలను నిర్వహిస్తూ. రక్తదానం,అన్నదానం,వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, చదువులకు చిన్నారుల దత్తత, క్షయ మరియు పాజిటివ్ వ్యాధిగ్రస్తుల దత్తత, యాచకులకు నిరసనలకు వస్త్రాలు మరియు అన్నదానం, ఇలాంటి పనులు ఆదర్శవంతమైన కార్యక్రమాలను సమాజానికి అందిస్తున్న దగ్గడ్స్ సేవ ట్రస్ట్ ఆర్గనైజేషన్, గుర్తించి విజయవాడ మదర్ ఆర్గనైజేషన్ వారు విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో ఈరోజున దగ్గడ్ ప్రేమ్ కు సేవరత్న పురస్కారం గౌరవప్రదంగా సన్మానించి, గౌరవ అతిథిలా అమృత హస్తాల మీదుగా అందిం చారు.ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రోత్సాహంగా భావిస్తున్నామని రాబోయే రోజుల్లోమరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని మేము అందుకోబోయే పురస్కారాలుఅన్ని సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి దాతలకు, ప్రోత్స హించు సమాజసేవకులకు, ప్రతి ఒక్కరికి అంకితమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, నాలుగు రాష్ట్రాల సేవా సంస్థ ప్రతినిధులు ప్రముఖ సీనియర్ యాక్టర్ పృథ్వీ రాజు గారు,హీరోయిన్ రంజిత, శ్రీ లీలా రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరావు, మదర్ ఆర్గనైజషన్ వ్యవస్థాపకులు మల్లాది ప్రసాదరావు, పలువురు అతిథులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు ...

**పాపన్నపేట, సెప్టెంబర్ 17, నమస్తే భారత్ (ప్రతినిధి):**మండల కేంద్రమైన పాపన్న పేట లో మెదక్ జిల్లా కబడ్డీ అసోసి యేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహిం చారు. వీటిని పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్ ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి కబడ్డీ క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలలో బాల బాలికలను 12 మందేసి చొప్పున 24 మందినీ ఎంపిక చేశారు. వీరు ఈ నెల 25 నుండి నిజామాబాద్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి రమేష్ , ఉపాధ్యక్షులు కుమార్ , జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ ,రాజా గౌడ్ ,శశికుమార్ రవి ,కోశాధికారి పి.రవి మధు , ఆంజనేయులు ,శ్రీను ,రేణుక ,లాజర్ , గీత ,మీనా తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**పాపన్నపేట, సెప్టెంబర్ 17, నమస్తే భారత్ (ప్రతినిధి):**పాపన్నపేట మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం సతీష్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద డీఎల్పీఓ సురేశ్ బాబు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఓ నాగమాధురి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నర్సింలు. వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

